

29 వరకు రైతన్నా.. మీకోసం : జెడి

ప్రజాశక్తి-కడప అర్బన్

రైతన్నా.. మీకోసం కార్యక్రమం ఈ నెల 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు. బుధవారం వరకు నిర్వహించిన రైతన్నా.. మీకోసం గ్రామ స్థాయి బృందాలు రైతు కుటుంబాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 1,20,932 మంది రైతు కుటుంబాలను బృందాలు కలిశాయని పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు అందిస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించారని తెలిపారు. రైతులకు పంచ సూత్రాల ప్రాముఖ్యతను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని అందించినట్లు చెప్పారు. బృందాలు ప్రతి రోజూ ఏదోఒక చోట రైతులను కలుస్తాయని పేర్కొన్నారు.

కార్మిక హక్కులు హరించడమే

- లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి
- నిరసనలో కార్మిక సంఘాల నాయకులు



కడప : ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని, లేబర్ కోడ్స్ అమలు ఉపసంహరించుకోవాలని వామపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా కడప సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి బాదుల్లా మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగాలను నాశనం చేస్తోందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగంలో నవరత్నాలుగా పేరొందిన రైల్వేలు, ఎల్ఐసి, విమానయానం, బిఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమే దేశభక్తి అవుతుందా అని ప్రశ్నించారు. దేశంలో వ్యవసాయరంగంపై ఆధారపడిన 70 కోట్ల జనాభాపై వ్యవసాయ చట్టాల ద్వారా దాడి చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా మార్చి 40 కోట్ల కార్మిక కుటుంబాలను రోడ్డపాలు చేస్తోందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకులు చంద్రశేఖర్, వెంకటశివ, రామ్మోహన్, చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, రైతు సంఘం నాయకులు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎఐఐఇఎ సంఘానికి గుర్తింపు ఇవ్వాలి

లేబర్ కోడ్‌లను కార్మిక వ్యతిరేకమని, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే మేలు చేస్తాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కడప డివిజన్ అధ్యక్షుడు అధరాం శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి జి.వారిజాతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎ.రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసిలో 86 శాతం మంది ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న తమ యూనియన్ ఎఐఐఇఎకు తక్షణం గుర్తింపు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ శ్రీవిద్య, కో-కన్వీనర్లు వసుప్రద, శ్రీవాణి, యూనియన్ నాయకులు అమీనా పర్వీన్, శశికళ, లీలాలక్ష్మి, కుమార్, సాదక్ వల్లీ, గౌస్, శ్రీనివాసులు, హరిప్రసాద్ పాల్గొన్నారు. **బద్వేలు :** నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి లేబర్ కోడ్‌ల అమలుకై ఇచ్చిన నోటిఫికేషన్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కో-కన్వీనర్ పి.సి.కొండయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఇ.ఓబులేసు, పి.శ్యామ్ ప్రవీణ్, పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్‌బాషా, డి.హరి, కె.శివ కుమార్, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.సత్య రాజు, కె.నాగేంద్రబాబు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కార్మికులతో కలసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, అధ్యక్షులుచంటి, ఇంజినీరింగ్ సెక్షన్ నాయకులు గంగాధర్, శివ, జాషువా, భాస్కర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, సర్వేశ్వరి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాబు, వెంకటసుబ్బమ్మ, విజయ కుమారి, సుందరయ్య నగర్ ఏరియా కార్యదర్శి శేఖర్, మెడికల్ లెఫ్ట్ యూనియన్ కార్యదర్శి రామలింగారెడ్డి, నరసింహారెడ్డి, అంగన్వాడీ యూనియన్ లీడర్లు గీత,సువార్త, రాజి, నాగవేణి పాల్గొన్నారు. **పోరుమామిళ్ల:** నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్, ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చిన్నయ్య, గురయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గౌషియాబేగం బీబి, మేరీ, మేకల బాల వీరయ్య, దుర్గయ్య, సునీల్, ఓబులమ్మ, రాజు, రమణయ్య పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మలమడుగు యూనియన్ ప్రెసిడెంట్ నరసింహం, ప్రధాన కార్యదర్శి డివి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట జరిగిన నిరసన ప్రదర్శనలో యూనియన్ ట్రెజరర్ శ్రీహరి నాయక్, కార్యాలయ సిబ్బంది జనార్దనయ్య, మునయ్య, బ్రహ్మయ్య, దావూద్ భాష, నాగరాజు, సుబ్బయ్య పాల్గొన్నారు. **సిఐటియు ఆధ్వర్యంలో...**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగన్న, శేఖర్ పాల్గొన్నారు.


కడప : నిరసన తెలుపుతున్న ఎల్ఐసి యూనియన్ నాయకులు


బద్వేలు : ప్రతులను దహనం చేస్తున్న కార్మికులు


ప్రొద్దుటూరు : నిరసన తెలుపుతున్న కార్మికులు

రైతుల గోడు పట్టని ప్రభుత్వం

- అరటి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి
- మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

కనీస మద్దతు ధర లభించక రైతులు ఆందోళన చెందుతుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అరటి పంట చెట్టు మీదనే మాగి కుళ్లిపోతున్నాయని తెలిపారు. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులను ఆదుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత బీమా లేదని చెప్పారు. ప్రభుత్వ తీరు మారకపోతే రైతులతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బుధవారం పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో అరటి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి పంట నష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024లో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని వాటిని ఆచరణలోనికి తీసుకురాక పోవడం దారుణమని పేర్కొన్నారు. 600 మెట్రిక్ టన్నుల స్టోరేజ్ చేసుకునే సామర్థ్యం ఉందన్నారు. ఎరువులు కూడా బ్లాక్‌లో కొనే పరిస్థితి రైతుకు వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో 16 సార్లు విపత్తులు వచ్చాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో 84 లక్షల మందికి ఉచిత పంట బీమా కట్టారన్నారు. ప్రస్తుతం 18 లక్షల మంది మాత్రమే బీమా కట్టుకున్నారని తెలిపారు. రైతులు వేసిన పంటలకు ఇ-క్రాప్ చేసే పరిస్థితి కూడా లేదన్నారు. పెట్టుబడి సాయం ప్రతి ఏటా రైతుకు అందించే వాళ్ళమని ఇప్పుడు అలా లేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో అరటిపంటను అనంతపురం, తాడపత్రి నుంచి ఢిల్లీ, బొంబాయి తదితర రాష్ట్రాలకు 3 లక్షల టన్నులు ఎగుమతులు చేశామన్నారు. వైసిపి ప్రభుత్వంలో అరటి పంటకు టన్ను రూ.30 వేలు ఉండేదని ప్రస్తుతం రూ.2 వేలకు కూడా అడిగే వారు లేరన్నారు. దళారులతో ప్రభుత్వం కుమ్మక్కై రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేసిందని ఆరోపించారు. విద్యార్థులకు వసతి దీవెన, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఏవి అమలు చేయలేదన్నారు. కొత్త పెన్షన్లు ఇవ్వకపోవడమే కాకుండా ఐదు లక్షల పెన్షన్లను తొలగించారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రయివేటు వ్యక్తులకు అమ్మేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు సంతోషంగా లేరని, త్వరలో ప్రజలు చంద్రబాబును గద్దె దింపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వి.సతీష్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ హఫీజ్, వైసిపి నాయకులు బలరాంరెడ్డి, కౌన్సిలర్లు రమణ, మహేశ్వర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.


మహిళా రైతుతో మాట్లాడుతున్న వైఎస్.జగన్

బిజీబిజీగా వైఎస్.జగన్

జగన్మోహన్‌రెడ్డి రెండవ రోజు పర్యటనలో భాగంగా బిజీ బిజీగా గడిపారు. పట్టణంలోని తన నివాసంలో 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనకు స్వేచ్ఛ, సమానతల కూడిన రాజ్యాంగాన్ని నిర్మించిన ఘనత అంబేద్కర్‌దేనని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని జరిగిన ఓ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం లింగాల మాజీ సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారి సమస్యలను తెలియజేశారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరించి వీటిని పరిష్కరించేలా చూడాలని ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డికి సూచించారు.

వెలిగల్లు ఎత్తిపోతలకు కదలిక


వెలిగల్లు ప్రాజెక్టు

- రూ.125 కోట్లతో ప్రతిపాదనలు
- 33 చెరువులకు జలకళ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు వెలిగల్లు ఎత్తిపోతల పనులకు కదలిక వచ్చింది. వైసిపి సర్కారు హయాంలో కాంట్రాక్టు బిల్లుల చెల్లింపుల ఆలస్యం నేపథ్యంలో రూ.100 కోట్ల విలువ కలిగిన వెలిగల్లు ఎత్తిపోతల పథకం పనులు కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. కూటమి సర్కారు ఎత్తిపోతల పథకం పనులపై దృష్టి సారించింది. సుమారు 12 కిలోమీటర్ల మేర మట్టి పనులు, పైపులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించాల్సి ఉంది. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో తాజా ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం రూ.125 కోట్లతో కూడిన ప్రతి పాదనలు ప్రభుత్వానికి అందజేయనుంది. ప్రభుత్వ ఆమోదం లభించిన అనంతరం వెలిగల్లు ఎత్తిపోతల పనులు చేపట్టడానికి కసరత్తు చేస్తోంది. వెలిగల్లు ఎత్తిపోతల పథకం కింద సుమారు 15 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందించే అవకాశాలు ఉంది. రాయచోటి, గాలివీడు మండలాల పరిధిలోని 33 చెరువులు జలకళను సంతరించు కోనున్నాయి. రాయచోటి, గాలివీడు మండలాల పరిధిలోని చెరువులు నింపడం ద్వారా భూగర్భజలాలు పెరగడం ద్వారా సుమారు పది వేల మందికి తాగునీటి సదుపాయాన్ని అందించే అవకాశం ఉంది.

రేపు పులివెందులలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎపిఎస్ఎస్‌డిసి, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 28న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పులివెందులలోని నగరి గుట్ట వద్ద ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌లో జాబ్ మేళా ఉంటుందని పేర్కొన్నారు. 10 ప్రముఖ కంపెనీలు మేళాకు హాజరవుతున్నాయని తెలిపారు. ఏడవ తరగతి, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లమో, ఐటిఐ, బీటెక్, పీజీ చదివిన వారు హాజరు కావచ్చని పేర్కొన్నారు. వయస్సు 18 నుంచి 35 సంవత్సరాలు లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి గలవారు ఉద్యోగ మేళాలో పాల్గొని అర్హతకు తగ్గ ఉద్యోగం పొందాలని పేర్కొన్నారు.

కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్

తొలి స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మహాదాత బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఏర్పాటు చేయాలని ఇంటాక్‌సహా వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. బుధవారం కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుల కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా నరసింహారెడ్డి సాయుధ సమరం సాగించి ఉరికంభాన్ని ముద్దాడారన్నారు. ఎమ్మెల్యే మాధవి స్పందిస్తూ ఆ విషయం తన దృష్టిలో కూడా ఉందని, తగిన సమయంలో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రారెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జోనల్ చైర్మన్ వెంకట సుబ్బయ్య, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, గౌరీశంకర్, లోకసత్తా పార్టీ అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, ఇంటాక్ ప్రతినిధి శివశంకర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గునిశెట్టి సాయి, సంపత్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి మంచి నాయకత్వం అవసరం

- ఎఐసిసి కో-ఆర్డినేటర్ విజయ్ వసంత్

ప్రజాశక్తి - కడప

దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొనేందుకు, మంచి పాలన అందించే దిశగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా మంచి నాయకత్వం అవసరమని ఎఐసిసి కో-ఆర్డినేటర్ విజయ్ వసంత్ అన్నారు. బుధవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని పటిష్టంగా నిర్మించడంలో భాగంగా జిల్లా అధ్యక్షులను, నియోజకవర్గ ఇన్‌ఛార్జులను ప్రజల, పార్టీ నాయకుల కార్యకర్తల అభిప్రాయాలను సేకరించేందుకు జిల్లాలో పది రోజులపాటు పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కమిటీ ముందుకు వచ్చి తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి మాట్లాడుతూ వారిని ఎన్నుకునేందుకు కమిటీ జిల్లాకు వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌టిఐ లీగల్ సెల్ చైర్మన్ సోమశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, ధ్రువ కుమార్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, జిల్లా పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్ వసంత్

రైతులతో డ్రామాలొద్దు జగన్ : టిడిపి

ప్రజాశక్తి-కడప అర్బన్

మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పులివెందులలో రైతుల వద్ద డ్రామాలాడుతున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి విమర్శించారు. బుధవారం ద్వారకా నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ముందుగానే అరటి రెండో మొలక తెగులు బారిన పడిన పొలాలను ఎంపీ అవినాష్‌రెడ్డి ఎంపిక చేసి వాటిని రాష్ట్ర ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ద్వారా చూపించడానికి డ్రామాలు ఆడారని, దీన్ని పులివెందుల రైతులందరూ గమనిస్తున్నారన్నారు. అరటి పంటకు ధర లేదని చెప్తున్నారు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన షరతులు వలన భారత నుంచి ఎగుమతులు తగ్గాయని వాటి వలన అరటి ఎగుమతులు జరగలేదనేది జగన్మోహన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. డిసెంబర్ 15 నుంచి ఎగుమతులు ప్రారంభమవుతాయని తరువాత రైతులందరికీ లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అధికారులందరూ రైతులకు ముందుగానే చెప్పారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా రూ.13 వేలు ఇచ్చారు, కూటమి ప్రభుత్వం సంవత్సరానికి అన్నదాత సుఖీభవ ద్వారా రూ. 20వేలు ఇస్తుందని చెప్పారు.


మాట్లాడుతున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

డ్రిప్స్ పైపులకు 90శాతం సబ్సిడీస్తున్నామని, పులివెందులలో ఎర్ర చెరువుకు నీళ్లు అందించినది కూటమి ప్రభుత్వం కాదా అన్నారు. అక్కడ ఉన్న రైతులు హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టులన్ని త్వరలోనే పూర్తిచేసే చూపిస్తామని తెలిపారు. 2028కి పోలవరం పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు.

డ్రాగా ముగిసిన క్రికెట్ మ్యాచ్‌లు


తలపడుతున్న నార్త్ జోన్, సౌత్ జోన్ జట్లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14 ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్.రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో సంవత్సరం (విన్నర్స్) నార్త్ జోన్ (విన్నర్స్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో నార్త్ జోన్ జట్టు 276 పరుగులు చేసింది. రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన సౌత్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 211 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని మహమ్మద్ ఇజ్హార్ 50, రక్షణ సాయి 50 పరుగులు చేశారు. నార్త్ జోన్ జట్టులోని షణ్ముఖ గణేష్ 3, లోహిత్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన నార్త్ జోన్ జట్టు ఆట ముగిసే సమయానికి 9.0 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 29 పరుగులు చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో నార్త్ జోన్ జట్టు ఆదిత్య సాధించింది.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్, సెంట్రల్ జోన్ (విన్నర్స్) జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్ లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు 224 పరుగులు చేసింది. ఐదు వికెట్ల నష్టానికి 96 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన సెంట్రల్ జోన్ (విన్నర్స్) జట్టు 51.5 ఓవర్లలో 147 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని తమన్ సాయి 52, ప్రదీప్ 23 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టులోనిముని 3, హేమంత్ రెండు, రోహిత్ రెండు, యశ్వంత్ సూర్య తేజ్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు ఆట ముగిసే సమయానికి 62.0 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 177 పరుగులు చేసింది. ఆ జట్టులోని కిన్ను కిషల్ 77, సాయి కృష? చైతన్య 53 పరుగులు చేశారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు ఆధిక్యత సాధించింది.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్, రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు 286 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 66 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో చివరి రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు 90.0 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 337 పరుగులు చేసింది. ఆ జట్టులోని పివిఎస్ఆర్ వర్మ 110 పరుగులు చేశాడు. లిఖిత్ 71 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టులోని నందన్ కృష్ణ సాయి 5 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు 18.0 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. ఆ జట్టులోని ధన్విన్ 67 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ సెంట్రల్ జోన్ జట్టులోని ధోని రెండు, లోకేష్ రెడ్డి రెండు వికెట్లు తీసుకున్నారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు ఆధిక్యత సాధించింది.


110 పరుగులు చేసిన వర్మ

టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం భగత్‌సింగ్ నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిళ్ళపలి-1 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉపకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అక్కడ నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల శిబిరం పనితీరును ఆయన పరిశీలించారు. అన్ని రకాల వ్యాధినిరోధక టీకాలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయా, రోజు ఎంత మంది లబ్ధిదారులకు టీకాలు అందించారు వంటి అంశాలను వివరంగా తెలుసుకున్నారు. టీకాలు చేరకపోవడం, నిల్వ సదుపాయాల లోపం వంటి సమస్యలు ఎక్కడా తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. టీకాలపై ప్రజలో మరింత విస్తృతమైన అవగాహన, నమ్మకం, సక్రమమైన ఆరోగ్య వైఖరి పెంపొందించే విధంగా ఆరోగ్య సిబ్బంది పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు టీకాల ప్రాధాన్యతను వివరించాలన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరు, సిబ్బంది బాధ్యతల నిర్వహణ, రాబోయే ఆరోగ్య కార్యక్రమాల రూపకల్పనపై సిబ్బందికి సూచనలు, మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు ఉత్తమ ఆరోగ్య సేవలు అందించేందుకు అందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం ఆయన చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాఘవేంద్ర, సమాజ ఆరోగ్య అధికారి మునిరెడ్డితో కలిసి పిహెచ్‌సిని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, అవసరమైన మౌలిక వసతులు, భవిష్యత్తులో అందించాల్సిన వైద్య సేవలపై వారు కలిసి సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షకుడు జనార్దన్, జిల్లా కార్యాలయ ఆరోగ్య పర్యవేక్షకుడు రాఘవేంద్ర, భగత్ సింగ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సహాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లిలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీలను టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రారంభించారు. 11 జతలు ఎడ్లు పోటీకి వచ్చాయి. ఈ బండలాగుడు పోటీలకు పెద్దకొత్తపల్లికి చెందిన కాంట్రాక్టర్ మామిడి సుబ్బారెడ్డి మొదట బహుమతి రూ.50 వేలు, రెండో బహుమతిగా ఎస్.వి.రమణ ప్రకటించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఈ ఆంజనేయస్వామి ఆశీర్వాదాలు మండల ప్రజలందరికీ ఉండాలని అందరికీ మేలు జరగాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ప్రజలకు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహరెడ్డి, బొబ్బిలి రాయుడు, మండలంలోని టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసులు రాజీ అయ్యేలా చూడాలి : జడ్జి

ప్రజాశక్తి - కడప

డిసెంబర్ 13వ తేదీన నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా చూడాలని రాజంపేట మూడవ అదనపు జిల్లా జడ్జి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబా ఫక్రుద్దీన్ అన్నారు. బుధవారం ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశాన్ని కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎక్కువ కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరింత సమాచారం కోసం 08562 - 258622, 244622 నంబర్లకు ఫోన్ ద్వారా గాని, districts.ecourts.gov.in/Kadapa, dlsakdp@gmail.com ఈమెయిల్ ద్వారా గాని సంప్రదించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎఎస్‌పి వెంకటాద్రి, ప్రొద్దుటూరు, కడప, మైదుకూరు డిఎస్‌పిలు పి.భావన, వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

అధ్వానం.. సుందరయ్య కాలనీ

కాలనీ వైపు కన్నెత్తి చూడని అధికారులు - పారిశుధ్య లోపంతో రోగాలపాలవుతున్న ప్రజలు


అధ్వానంగా ఉన్న సుందరయ్య కాలనీ రోడ్లు

పజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు నుంచి నానువారిపల్లెకు వెళ్లే మార్గంలో బిసి, ఎస్‌టి వసతిగృహాల ఎదురుగా ఉన్న సుందరయ్య పేదల కాలనీలో కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితిలో ప్రభుత్వాలు కొనసాగుతున్నాయి. కనీస అవసరాలకు కూడా నోచుకోని 100 కుటుంబాలున్నాయి. వీరిని పట్టించుకొకపోవడం, ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేని దుస్థితిలో అధికారులు కొన సాగుతున్నారు. వర్షంతో ఇళ్ల చుట్టూ నీరు వచ్చి చేరినా బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితిలో కూడా అధికారులు లేరని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క అధికారి కూడా కాలనీలో అడుగు పెట్టలేదని, తమ పరిస్థితి దయనీయ స్థితిలో ఉందని ఆవేదన చెందుతున్నారు. మైదుకూరులోని వివిధ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలు సిపిఎం అండతో గుడిసెలు, చిన్నపాటి రేకుల షెడ్‌తో నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. కాలనీలో ఉన్న మట్టి రోడ్లు బురద గుంతలను తలపిస్తున్నాయి. పంట పొలాల్లో ఉన్న రహదారుల కంటే ఇవి చాలా అధ్వానంగా ఉన్నాయి. ఈ బజారు నుండి మరో బజారుకు వెళ్లాలంటే మురుగునీటిలో అడుగులు వేయాల్సిన పరిస్థితి. కాలనీ ఏర్పడి 8ఏళ్లు కావస్తున్నా తాగునీటి సౌకర్యం కూడా కల్పించలేదు. ఒక్క కుళాయి కనెక్షన్ మాత్రమే కాలనీ అంతటికీ అందుబాటులో ఉండేది. ఈ మధ్యకాలంలో మరో కనెక్షన్ ఏర్పాటు చేశారు. ఈ కనెక్షన్ కూడా విద్యుత్ సరఫరా ఉన్నప్పుడు మాత్రమే నీరు వస్తుం టుంది. విద్యుత్ సరఫరా లేకపోతే నీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిందే. విద్యుత్ సదుపాయం, రోడ్లు, డ్రైనేజీ గురించి ఇక చెప్పనక్కర్లేదు. సిమెంటు రోడ్లు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు నానా అవస్థలు పడు తున్నారు. 100 కుటుం బాల వారు ప్రతి రోజు కూలీ పనులు, చిన్నచిన్న రోజువారీ వ్యాపారాలు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో కానీ, ఈ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత కూడా వీరి గురించి పట్టించుకునే నాథుడు లేడు. గతంలో అనేకసార్లు సిపిఎం జిల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో కొన్ని కనీస అవసరాలను తీర్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అనేకమార్లు వీరి సమ స్యలను పరిష్కరించాలని ర్యాలీలు నిరసనలు వ్యక్తం చేసినా పట్టించుకునే వారు లేరు. అధికారంలోకి వస్తే రోడ్లు, డ్రెయినేజీ, నీటి వసతి కల్పిస్తామని హామీలు ఇచ్చినవారు కనిపించడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరు పేదలైన కుటుంబాల వారిని ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా వీలైనంత త్వర గా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

కాలనీలో ఎలాంటి వసతులు లేవు

సొంత ఆస్తులు లేక బాడుగ ఇళ్లల్లో జీవిస్తున్న కుటుంబాల వారం సిపిఎం అండతో కాలనీ ఏర్పాటు చేసుకున్నాం. కాలనీలో విద్యుత్‌తో పాటు ఎలాంటి కనీస అవసరాలు కూడా తీర్చే పరిస్థితిలో అధికారులు చర్యలు చేపట్టలేదు. కాలనీ మెత్తానికి ఒక్క కుళాయే దిక్కు. ఈ నీటి ఆధారంతో 100 కుటుంబాలు నీటి అవసరాలు తీర్చుకుంటున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ అభివృద్ధికి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- హుస్సేన్, కాలనీ వాసి, సుందరయ్య కాలనీ

బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు

గత వారంలో తుపాను దెబ్బకు ఇళ్ల చుట్టూ వర్షపు నీరు అధికంగా నిలిచింది. కాలనీలో ఎక్కడ చూసినా మురుగునీరే. ఏ ఒక్క అధికారి కూడా కాలనీని సందర్శించిన పాపానపోలేదు. నేటికీ బ్లీచింగ్ పౌడర్ చల్లిన సందర్భాలు లేవు. దోమలు బారిన పడి చాలామంది అనారోగ్య బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలి.

- వెంకటమ్మ, గృహిణి, సుందరయ్య కాలనీ


కాలనీ చుట్టూ నిలిచిన వర్షపు నీరు



ధర్నా చేస్తున్న ఐద్వా, సిఐటియు నాయకులు

గ్యాస్ ఏజెన్సీ దోపిడీని అరికట్టాలి : ఐద్వా

పజాశక్తి - ప్రొద్దుటూరు

నిత్యావసర వస్తువైన గ్యాస్ ఏజెన్సీల దోపిడీని అరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం డిమాండ్ చేశారు. స్థానిక బాలాజీ గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా బుధవారం ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌పై అదనంగా రూ.50నుంచి రూ.100వరకు వసూలు చేస్తూ పేద ప్రజల వద్ద దోపిడీ చేస్తున్నారన్నారు. రెండు నెలలకు ఒకసారి చేస్తున్న ఈ దోపిడీని అరికట్టాలన్నారు. ఇప్పటికైనా బాలాజీ గ్యాస్ యాజమాన్యం ఇకమీదట వసూలు చేయబోమని చెప్పే వరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. రెండు రోజుల తర్వాత ఈశ్వర్ గ్యాస్ వద్ద ధర్నా చేస్తామన్నారు. అనంతరం హెచ్‌పీ గ్యాస్, ఆ తర్వాత సుబ్రహ్మణ్యేశ్వర అమ్మవారి గ్యాస్ ఏజెన్సీల వద్ద ధర్నాలు చేస్తామని ఆమె పేర్కొన్నారు. మహిళా సంఘం సిఐటియు కలిసి ఆందోళన చేస్తామని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్యాస్ ఏజెన్సీల వద్ద ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో మహిళా సంఘం ప్రొద్దుటూరు కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, అధ్యక్షులు సర్వేశ్వరి, విజయకుమారి, గురమ్మ, హిమజ, పద్మజ, ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్, చంటి పాల్గొన్నారు.

50 శాతం రాయితీతో అరటి గెలలకు కవర్లు

ప్రజాశక్తి - తొండూరు



50శాతం రాయితీతో అరటి గెలలకు కవర్లు ఇస్తున్నామని, అవసరమైన రైతులు పొందవచ్చని ఉద్యాన శాఖాధికారి మల్లేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండున్నర ఎకరాకు ఒక్కో రైతుకు రూ.25,500 చొప్పున గరిష్టంగా అయిదెకరాలకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. కవర్ల వినియోగం వల్ల దోమ, రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గుతుందన్నారు. అరటి గెలలు నాణ్యత వల్ల ఎగుమతులకు తగినట్లు ఉంటుందన్నారు. రైతులకు అప్పుల భారం తగ్గుతుందన్నారు. మెరుగైన దిగుబడులు పొందవచ్చునని ఆయన సూచించారు. ఆసక్తిగల రైతులకు ఉద్యాన శాఖ అధికారి ముద్దనూరు 7995086976ను సంప్రదించాలని ఆయన కోరారు.

చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- పిహెచ్‌సి డాక్టర్ అరిపుల్లా

ప్రజాశక్తి - తొండూరు



రోజురోజుకూ చలితీవ్రత పెరుగుతోందని, జాగ్రత్తలు తీసు కోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరిపుల్లా పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా పగటిపూట ఉష్ణోగ్రతలు పడి పోతున్నాయి. ఉదయం 8 గంటల వరకు పొగమంచు ఉంటుంది. చలికాలంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వ్యాధులు బారిన పడ తారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు చలికాలంలో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వీలైనంత వరకు వీరు బయట తిరగకపోవడం మంచిదని సూచించారు. ఏ చిన్న ఇబ్బంది ఉన్నా వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే మీ ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎక్కువగా టైఫాయిడ్, డెంగీ, చికెన్‌గున్యా, మలేరియా తదితర వ్యాధులు బారిన పడే అవకాశం ఉందన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

కంప్యూటర్ కోర్సులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - చాపాడు


ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణరెడ్డి తెలిపారు. శిక్షణ కార్యక్రమాలకు ఎలాంటి ఫీజు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఇంటర్, అంత కంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు చేరవ చ్చన్నారు. వెబ్ డెవలపర్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ అనే రెండు కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షనిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు తీసుకొని స్కిల్ హబ్‌లో సంప్రదించాలన్నారు. శిక్షణ అనంతరం సర్టి ఫికెట్ ఇవ్వడంతోపాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని వివరించారు.

అయ్యప్పస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - వేంపల్లె

కడప-పులివెందుల బైపాస్ రోడ్డులో నిర్మించిన అయ్యప్పస్వామి దేవస్థాన నూతన కార్యవర్గం ఏర్పాటైనట్లు ఆలయ నిర్మాణకర్త సింగారెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో బుధవారం నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణకర్త, రిటైర్డ్ ఉపాధ్యాయుడు సింగారెడ్డి నరసింహారెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ పి.రామ్మోహన్, కార్యదర్శిగా ఎస్.రవికుమార్, ఉప కార్యదర్శులుగా శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, ఆంజ నేయులు, నాగార్జున, నాగరాజును ఎన్నుకున్నారు. కోశాధికారిగా సత్య నారాయణ, గౌరవ సలహాదారులుగా సూర్యనారాయణ, రామమునిరెడ్డి, సుబ్బారావుతోపాటు మరో 25 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

నేడు వేముల మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వేముల

వేముల ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గంగాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభ వుతుందన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు పూర్తి సమా చారంతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు.

ఎంపీ రమేష్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్‌నాయుడు మాతృమూర్తి చింత కుంట రత్నమ్మ (83) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. రమేష్ నా యుడు స్వగ్రామం మండలంలోని పొట్లదుర్తి. అనారోగ్యంకారణంగా రత్నమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె అంత్యక్రియలు గురు వారం ఉదయం 11 గంటలకు స్వగ్రామం పోట్ల దుర్తిలో నిర్వహిం చను న్నట్లు తెలిపారు. రత్నమ్మ భర్త మునిస్వామి నాయుడు. ఆ దంపతులకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, సీఎం సురేష్ నాయుడు(టిడిపి రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి), ఎంపీ సీఎం రమేష్ నాయుడు, కీర్తిశేషులు ప్రకాష్ నా యుడు, రాజేష్ నాయుడు, జి మాధవి, పి విజయలక్ష్మి. రత్నమ్మకు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు, కుటుంబసభ్యులు నివాళులర్పించారు.


రత్నమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుని వారి త్యాగాలను వివరించారు. అనంతరం కార్యాలయ అధి కారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. **11వ బెటాలియన్‌లో..** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ బెటాలియన్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సమీర్‌బాషా అధ్యక్షత వహించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మహ మ్మద్ యూనస్, విద్యార్థులు పాల్గొన్నారు. పలు పోటీల్లో విజేతలకు ప్రధానో పాధ్యాయులు బహుమతులు అందజేశారు. **కెఒఆర్‌ఎంలో..** సికె దిన్నె మండల పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో యువజన సర్వీసుల విభాగం ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టెప్ ఇన్‌ఛార్జి సిఇఒ వి.వి.సుబ్బా రాయుడు, కళాశాల కరస్పాండెంట్ శనివారపు లిఖితరెడ్డి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా రిటైర్డ్ స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్, మంగళ గౌరీ పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ శనివారపు వెంకట శివారెడ్డి, కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు మధు, మురళి, రమేష్, చంద్రకళ, ప్రసన్న, అధ్యాపకులు, స్టెప్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకుడు చీకటి ఛార్లెస్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణ, నాయకులు పాల్గొన్నారు. **జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..**కడపలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిఅమీరుద్దీన్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రరియన్ ఎలిశెట్టి పవన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, రికార్డు అసిస్టెంట్ ఇబ్రం సాహెబ్, గౌస్, రాంప్రతాప్, శేఖర్ పాఠకులు పాల్గొన్నారు. **వైవీయూలో..** అన్ని సమస్యలకు పరిష్కారం చూపే రాజ్యాంగం దేశానికి ఒక పవిత్ర గ్రంథం అని వైవీయూ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పి.పద్మ, ప్రిన్సిపల్ శ్రీనివాస్, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ డీన్ ప్రొఫెసర్ ఎం.చెన్న బసవయ్య, విశ్వవిద్యాలయ డీన్లు ప్రొఫెసర్ కె.గంగయ్య పాల్గొన్నారు. **కడప :** భారత రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సోదరభావం వంటి గొప్ప లక్ష్యాలను అందించిందని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పురుషుల కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు, డాక్టర్ రమేష్ యాదవ్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. **జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదనలో** ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సి.యామిని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్, కడప నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.దీన బాబు, కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.బాబా ఫక్రుద్దీన్, కడప రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.ఈశ్వర్ వెంకట ప్రసాద్, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదనలో సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. **ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో..** కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కడప ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ హబీబుల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజా రావు పాల్గొన్నారు. **కడప :** ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం ముఖ్య భూమిక పోషిస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తొలుత అంబేద్కర్ విగ్రహానికి, ఆ తర్వాత పిజిఆర్ఎస్ హాల్‌ల అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఒఎస్‌డి వెంకటపతి, ఎఒ విజయ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిఆర్‌డిఎ పీడీ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. బద్వేల్ డివిజన్ మాల మహానాడు ప్రెసిడెంట్ కిరణ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి, రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముతోటి పౌలు ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షులు జక్కుల కిషోర్, పట్టణ అధ్యక్షులు జింకతోటి విజయ్, కార్తీక్, శ్రీను పాల్గొన్నారు. **చక్రాయపేట :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ కె. శివారెడ్డి పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ షేక్ రంతు బాషా, పంచాయతీ సెక్రటరీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) :** ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ కడప జిల్లా అధ్యక్షులు ఇంజేటి నాగయ్య సూచించారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ నాయకులు, మాల మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడెంచెరువు సంపత్ కుమార్, దళిత నాయకులు ప్రసాద్, ఎస్‌టి నాయకుడు యోగి పాల్గొన్నారు.

ఖాజీపేట : స్థానిక పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలో అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక ఘన నివాళులర్పించారు. దళిత యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ కమ్మా నరసింహాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. **వేంపల్లె :** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, అత్యుత్తమ రాజ్యాంగమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, వినయ్ పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ పని చేయాలని, రాజ్యాంగ విలువలు పాటించాలని ఎంఇఒలు రమేష్, చంద్రశేఖర రావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గూడెం చెరువు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో రాజ్యాంగ పీఠిక చదివారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌర వించాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి తెలిపారు. స్థానిక కోర్టులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జడ్జి ప్రవేశకను చదివి వినిపించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట సచివా లయంలో ఎంపిడిఒ సుజాతమ్మ, సచివాలయం కార్యదర్శి సుధాకర్ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంపిడిఒ సుజాతమ్మ, సచివాలయం కార్యాలయ సుధాకర్ పూలమాల వేశారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు, సచివాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎస్‌కేఎస్‌సి డిగ్రీ కళాశాలలో ఎంపిజె ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పరిరక్షణ-మన బాధ్యత అన్న అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్రమి, న్యాయవాది దాదా హయత్, విరసం నాయ కురాలు వరలక్ష్మి ఎంపిజె ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కోశాధికారి ఇస్మా యిల్, సభ్యులు ముక్తార్, ఫర్హాన్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు :** రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథమని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ తెలిపారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీలర్లు మద్దిలేటి, ఫిలిప్ పాల్గొన్నారు.


కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, అధికారులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకోసమే రైతన్నా.. మీ కోసం అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, సద్వినియోగం చేసుకోవాలని మార్కె ట్ యార్డు కమిటీ చైర్మన్ ఎస్.నాగేశ్వర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో బుధవారం ఎఒ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ఇంటి వద్దకే ప్రభుత్వ అధికారులను పంపి వారి అభివృద్ధికి తగిన సూచనలివ్వాలని సూచించిందన్నారు. అధికారులు వచ్చిన ప్పుడు వ్యవసాయంలో ఏవైనా సమస్యలు గుర్తించి ఉంటే వాటిని రైతులు అధికా రులతో పంచుకోవాలన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అభివృద్ధి పథంలో తీసుకు పోతు న్నారని తెలిపారు. వ్యవసాయ సంచాలకులు అనిత మాట్లాడుతూ ఆర్ఎస్కే కేంద్రాలలో జింకు జిప్సం అందుబాటులో ఉన్నాయని రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ తుమ్మ లూరు మల్లికార్జున, మార్కెట్ యార్డ్ కమిటీ సెక్రటరీ నాగిరెడ్డి, ఆ గ్రామ పంచా యతీ కార్యదర్శి మాధురి, విఏఏలు వీణ, నవీన్‌కుమార్, గ్రామ వెటర్నరీ అధికారి హబీబా బున్నిసా, ఎపి సిఎన్ఎఫ్ మెంటార్ ఇంటర్న్ నాగరాజు పాల్గొన్నారు.



శివ మునెమ్మను సన్మానిస్తున్న మహిళా ఉపాధ్యాయులు

హెచ్‌ఎం శివమునెమ్మ కృషి ప్రశంసనీయం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం శివమునెమ్మ చేసిన కృషి ప్రశంసనీయమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పల్లె శివమునెమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా బుధవారం సన్మాన సభను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథులుగా తులసిరెడ్డి, రామమునిరెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో హిందీ ఉపాధ్యాయురాలుగా, హెచ్‌ఎంగా 42 ఏళ్లపాటు పని చేసి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దారని కొనియాడారు. తన శేష జీవితాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని వారు కోరారు. అనంతరం సన్మాన గ్రహీత శివ మునెమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహకారంతోనే అందరి మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు హెచ్‌ఎం శివ మునెమ్మను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 స్టాలిన్ ఐజాక్, హెచ్‌ఎంలు రాజశేఖర్, చంద్రమోహన్ రెడ్డి, రవికుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డి, ఎస్టీయు నాయకుడు నరసింహారెడ్డి, ఉషాకిరణ్ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాల డైరెక్టర్ చేతన్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఇఒ వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ధర్మారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, శివమునెమ్మ కుటుంబ సభ్యులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక షాదీఖానా సమీపంలో వేస్తున్న రోడ్డు పనులకు బుధ వారం అధికారులు భూమిపూజ చేశారు. పంచాయతీ రాజ్ డిఇ సుధా కర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణంరెడ్డి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగభూషణంరెడ్డి మాట్లాడుతూ టిటిడి, షాదీఖానాలకు వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో జడ్పీ నిధులతో సిమెంట్ రోడ్డు పనులు చేస్తున్నట్లు చెప్పారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కోరారు. సిమెంట్ రోడ్డు వేయడం వల్ల పులివెందుల-కడప బైపాస్ రోడ్డుకు లింక్‌గా ఉంటుం దన్నారు. రోడ్డు పూర్త యిన తర్వాత నీటితో క్యూరింగ్ బాగా చేయా లని కాంట్రాక్టర్‌కు సూ చించారు. పనులు జరిగే సమ యంలో పర్యవేక్షణ ఉం టుంద న్నారు. నాణ్య తలో లోపాలు ఉంటే బిల్లులు మంజూరు కావని హెచ్చరించారు. కార్యక్ర మంలో పం చాయతీ రాజ్ ఎఇ శ్రీనువాసులు, పం చాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న అధికారులు